www.asthram.com
RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

గురువారం 31 జూలై 2025
హైదరాబాద్

సంపుటి : 1 సంచిక : 2 పేజీలు : 08 వెల:2/-



## అనూహ్య రీతిలో బ్రిటన్ గగనతలం మూసివేత

- నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ (ఎన్ఏటీఎస్)లో సాంకేతిక సమస్య
- బ్రిటన్ నుంచి బయలుదేరే అన్ని విమానాలు నిలిచిపోయిన వైనం
- లండన్ లోని ఆరు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం

2



## జాతీయ ప్రయోజనాలను రక్షించుకోవడానికి అన్ని చర్యలు

- ట్రంప్ 25 శాతం సుంకాలపై కేంద్రం స్పందన
- భారత్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న ట్రంప్
- భారత్ ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ ప్రకటన
- జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటామన్న కేంద్ర ప్రభుత్వం



## యూరియా కోసం రైతుల తిప్పలు.. భాజపా నేతలు గొప్పలు

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారు
- ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు
- భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోంది

హైదరాబాద్

వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు - మిగతా2లో

# విద్యుత్ శాఖలో ప్రక్షాళన!



- తెలంగాణలో మరో కొత్త డిస్కం ఏర్పాటు
- ప్రస్తుతం ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ ఉండగా.. మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు
- రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి, ప్రభుత్వ విద్యా సంస్థలకు, గృహజ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలి
- "రాష్ట్రంలో విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలి
- డిస్కంల పునర్‌వ్యవస్థీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడున్న రుణభారం తగ్గించాలి

హైదరాబాద్

రాష్ట్రంలో మరో విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ ఉండగా.. మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి, ప్రభుత్వ విద్యా సంస్థలకు, గృహజ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. విద్యుత్‌శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "రాష్ట్రంలో విద్యుత్ శాఖ ప్రక్షాళన - మిగతా2లో


## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16



2

- విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'
- నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం నైసార్
- నైసార్ ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16
- ప్రయోగం విజయవంతమైందన్న ఇస్రో

## నాతో డీల్ చేయండి.. ప్రధానమంత్రి వస్తే ఇబ్బంది అవుతుంది!



- అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్‌పై రాజ్యసభలో చర్చ
- చర్చకు ప్రధానమంత్రి హాజరు కాకపోవడాన్ని ప్రశ్నించిన ఖర్గే
- సభ నుంచి వాకౌట్ చేసిన విపక్షాలు

2

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ



- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం
- సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్
- పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌పై చర్చ

2

# కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో అసెంబ్లీలో చర్చ

- కీలక నిర్ణయాల దిశగా రేవంత్ ప్రభుత్వం..!
- ఇప్పటికే కాళేశ్వరం కమిషన్ విచారణ పూర్తయింది.
- ఆగస్టు 1వ తేదీ లేదా 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి కాళేశ్వరం రిపోర్ట్ అందజేయనుంది
- జస్టిస్ ఘోష్ కమిషన్ గడువును మరో 2, 3 రోజులు రేవంత్ ప్రభుత్వం పెంచే అవకాశాలు
- గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంలో భారీగా అవినీతికి పాల్పడిందనే ఆరోపణలు



హైదరాబాద్

కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ నెలకొంది. గురువారంతో జస్టిస్ ఘోష్ కమిషన్ గడువు ముగియనుంది. ఇప్పటికే కాళేశ్వరం కమిషన్ విచారణ పూర్తయింది. రేపు ఫైనల్ రిపోర్టుపై పీసీ ఘోష్ సంతకం చేయనున్నారు. ఆగస్టు 1వ తేదీ లేదా 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి కాళేశ్వరం రిపోర్ట్ అందజేయనుంది. - మిగతా2లో




2

## నకిలీ వే బిల్లులు.. కేషన్ ఇండస్ట్రీస్ రూ.100 కోట్ల జీఎస్టీ మోసం

- కంపెనీ కాపర్ వస్తువులు తరలించకుండానే నకిలీ వే బిల్లులు సృష్టించినట్లు గుర్తింపు
- ఖాళీ వాహనాలను తెలంగాణ-మహారాష్ట్ర మధ్య నడిపించినట్లు, డాక్యుమెంట్లలో భారీగా సరుకుల రవాణా



## కాల్పుల విరమణకు పాక్ అడుక్కుంది

- పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి తెలియజేశాం
- పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం 'సిందూర్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌తో ధ్వంసం చేసింది.
- కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదు
- భారత విదేశాంగ మంత్రి జై శంకర్

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. కాంగ్రెస్ అభ్యర్థి కన్ఫర్మ్!



## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. 'సుప్రీం' తుది తీర్పు రేపే

- బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే
- ఆ పిటిషన్లపై ఇప్పటికే పలుమార్లు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది
- ఎమ్మెల్యేల అనర్హతపై రేపు(జులై 31) తుది తీర్పును వెలువరించనుంది.

2లో..



సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
తెలంగాణ
గురువారం 31 జూలై 2025


# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో సంయుక్తంగా రూపొందించిన నైసార్ ఉపగ్రహాన్ని మోసుకుంటూ, భారత వాహన నౌక జీఎస్ఎల్వీ-ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. అత్యంత శక్తిమంతమైన అబ్జర్వేషన్ శాటిలైట్ నైసార్ ను విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. ఈ ఉపగ్రహం బరువు 2,393 కిలోలు. నైసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్. ఇందులో ఉండే రెండు భారీ డిష్ ల వంటి నిర్మాణాలు భూమిపైకి మైక్రోవేవ్, రేడియో వేవ్ సంకేతాలు పంపుతాయి. ఆ సంకేతాలు భూమిని తాకి పరావర్తనం చెంది తిరిగి శాటిలైట్ ను చేరతాయి. నైసార్ లోని సాంకేతిక వ్యవస్థలు ఆ సంకేతాలను విశ్లేషించి చిత్రాలుగా రూపొందిస్తాయి. ప్రకృతి విపత్తులను ఇది ముందుగానే అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తుందని భావిస్తున్నారు. ఇస్రో అత్యంత చవకగా రాకెట్ ప్రయోగాలు చేపట్టడం గమనించిన నాసా... ఈ ఉపగ్రహ ప్రయోగం కోసం ఇస్రోతో జట్టుకట్టింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు. మరుసటి రోజు అంటే 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తారు. ఇందుకోసం ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళతారు. ఢిల్లీ పర్యటన తర్వాత పాదయాత్ర యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు.. భాజపా నేతలు గొప్పలు

-మొదటిపేజీ తరువాయి

ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. రామచంద్రరావు వైఖరి మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియకుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

# ఆగస్టు 4న నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ

**అదే రోజు మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవం**

**రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది**

**నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయండి**

**నల్గొండకు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు**

**- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్ :** :రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం నాడు సంబంధిత అధికారులు, కన్సల్టెన్సీ తో మంత్రుల నివాస సముదాయంలోని తన క్యాంపు కార్యాలయంలో నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ, మినిస్టర్ క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం పై మంత్రి సమీక్ష నిర్వహించారు.ఆగస్టు 4న ఉదయం నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ ఉంటుందని,అదే రోజు ఇటీవల నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవం కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నమూనాలను మంత్రి పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు.22 ఎకరాల్లో 5,36,194 స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో సుమారు 200 కోట్ల అంచనాతో అధునాతన హంగులతో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేయనున్నామని మంత్రి వెల్లడించారు. అకాడమీ బిల్డింగ్స్,స్టాఫ్ బిల్డింగ్స్, ప్లే గ్రౌండ్, థియేటర్,విద్యార్థులకు స్కిల్ డెవల్మపెంట్ లాంటి బ్లాకులు ప్రత్యేకంగా ఉండనున్నాయన్నారు.భూమి పూజ అయిన తర్వాత ఎక్కడ రాజీ పడకుండా..నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ 18నెలల నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ పేద విద్యార్థులకు కార్పోరేట్ కు దీటుగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను,వరల్డ్ క్లాస్ స్కిల్స్ ను అందించే రెడెన్షియల్ స్కూల్ అందుబాటులోకి వస్తే వారి జీవన శైలిలో గణనీయమైన మార్పు వస్తుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఈ రెసిడెన్షియల్ స్కూల్ వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రత్యేక చొరవతో మనసు పెట్టి పనిచేయాలని చెప్పారు.నల్గొండకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమీక్షలో ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్,కన్సల్టెన్సీ ప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. కాంగ్రెస్ అభ్యర్థి కన్ఫర్మ్!

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ పార్టీ దాదాపుగా ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎవరికి వారే అభ్యర్థినంటూ ప్రకటించుకోవద్దంటూ గతంలో సీఎం రేవంత్ రెడ్డి సున్నితంగా మందలించిన సంగతి తెలిసిందే. మరోవైపు.. మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కూడా టికెట్‌ను పార్టీ లోకల్ వ్యక్తికే ఇస్తుందని అన్నారు. ఈ తరుణంలో.. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసిన ఓడిన మహ్మద్ అజహారుద్దీన్, పీజేఆర్ కూతురు విజయారెడ్డి, రేవంత్‌కు సన్నిహితుడైన రోహిన్‌రెడ్డిలతో పాటు నాంపల్లిలో పోటీ చేసి ఓడిన ఫిరోజ్ ఖాన్, బండి రమేష్, నవీన్ యాదవ్‌ల పేర్లు కాంగ్రెస్ నుంచి చర్చల్లోకి వచ్చాయి. అయితే.. తాజాగా కాంగ్రెస్ మైనారిటీ ప్రతినిధులు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను కలిశారు. కేబినెట్‌లో మైనారిటీలకు ఎలాగూ ప్రాతినిధ్యం లేదని.. కనీసం ఈ ఉప ఎన్నిక టికెట్‌ని అయినా తమ వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో అజారుద్దీన్ పేరును వాళ్లు బలపరిచినట్లు తెలుస్తోంది. ఈ విజ్ఞప్తిని పీసీసీ చీఫ్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా.. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్ వైపే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇదే విషయమై తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లు సీఎం రేవంత్‌తో చర్చిస్తున్నారు. బీఆర్ఎస్ తరఫున నెగ్గిన మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. డిసెంబర్‌లోపు ఎన్నికల సంఘం ఈ ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలాన్ని చూపించేందుకు ఇది ఓ అవకాశంగా భావిస్తున్నారాయన.

# కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో అసెంబ్లీలో చర్చ..

-మొదటిపేజీ తరువాయి

జస్టిస్ ఘోష్ కమిషన్ గడువును మరో 2, 3 రోజులు రేవంత్ ప్రభుత్వం పెంచే అవకాశాలు ఉన్నాయి. కమిషన్ రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌లో ఏయే అంశాలు చేర్చారనే అంశం ఉత్కంఠగా మారింది. కాగా, గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంలో భారీగా అవినీతికి పాల్పడిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీమ్ కోర్టు మాజీ జడ్జి పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌ను 2024లో రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్‌తో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను, పలువురు కీలక అధికారులను ఈ కమిషన్ విచారణ జరిపింది. ఈ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్, ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన అధికారులని క్నూడా విచారించింది. కమిషన్‌కు వారు ఇచ్చిన సమాచారం కూడా కీలకంగా మారింది. అయితే దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో పనిచేసిన పలువురు అధికారుల నివాసాల్లోనూ ఏసీబీ సోదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ తనిఖీల్లో పలు కీలక డాంక్యుమెట్లని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి సమర్పించారు. అయితే రేపటి(గురువారం)తో జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ పూర్తికానుంది. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

# ఫామ్ హౌస్ లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు మంత్రాంగం

**హైదరాబాద్ :** ప్రస్తుతం రాష్ట్రంలో వేడి వేడిగా జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఫామ్ హౌస్ లో కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు కీలక భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా రాజకీయ పరిణామాలపై వీరిమధ్య సుదీర్ఘమైన చర్చ జరుగుతున్నట్లు తెలిసింది. ప్రధానంగా మూడు అంశాలతో పాటు మరికొన్ని అంశాలపై వీరు సుదీర్ఘంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.బీసీ రిజర్వేషన్ కు సంబంధించి పార్టీ ఒక స్పష్టమైన విధానం అవలంభించాలని, వీటికి సంబంధించి ఇదివరకే అన్ని పార్టీలు తమ అనుకూలతను స్పష్టం చేశాయి. బీఆర్ఎస్ మాత్రం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో మద్దతు పలికినా, ఒకవేళ బిల్లుకు రాష్ట్రపతి, ఆర్డినెన్స్ పై గవర్నర్ ఆమోదం ముద్ర వేయకున్నా, పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ ప్రకటించిన నేపథ్యంలో, పార్టీ కూడా అదే విధానం అవలంభించకుంటే పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందనే విషయమై చేర్చినట్లు తెలుస్తోంది.అలాగే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉన్నందున, ఈ ఎన్నికలకు ఏవిధంగా శ్రేణులను సమాయత్తం చేయాలనే విషయంపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కవితను జైలు నుంచి విడిపించేందుకు అవసరమైతే పార్టీని, బీజేపీలో విలీనం చేయాలని అనుకున్నట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టడం అనే అంశం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.తెలంగాణ జాగృతి కార్యక్రమాలతో కవిత దూకుడు ప్రదర్శిస్తున్న ఈ తరుణంలో పార్టీ ఏవిధంగా వ్యవహరించడం, కవిత కార్యకలాపాలతో పార్టీకి ఎంతవరకు



లాభం, నష్టం అనే విషయాలపై కూడా చర్చ జరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కొన్ని విషయాలపై కవిత పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్న తీరు కూడా పార్టీలో చర్చ జరుతున్న సందర్భంగా కేసీఆర్ ఏవిధంగా స్పందించి నిర్ణయాలు తీసుకుంటారో ఈ భేటీలో నిర్ణయం జరుగుతుందని భావిస్తున్నారు.స్థానిక ఎన్నికలకు సంబంధించి కార్యాచరణ రూపొందించేందుకు వీలుగా త్వరలో పార్టీ ప్రధాన నాయకులతో పాటు మండల, జిల్లా స్థాయి నాయకులతో ఒక సమావేశం త్వరలో ఏర్పాటు చేసి, ఎన్నికల సందర్భంగా పార్టీ శ్రేణులకు కేసీఆర్ దశదిశా నిర్దేశం చేసేందుకు తెలంగాణ భవన్ లో ఒక విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చెయ్యాలనే తలంపుతో ఉన్నట్లు తెలిసింది.

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. 'సుప్రీం' తుది తీర్పు రేపే

**ఢిల్లీ:** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో రేపు(గురువారం) సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించనుంది. బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్లపై ఇప్పటికే పలుమార్లు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల అనర్హతపై రేపు(జులై 31) తుది తీర్పును వెలువరించనుంది. ఇరు పక్షాల వాదనలను విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆ 10 మంది ఎమ్మెల్యేల భవితవ్యం రేపు తేలనుంది. 'సుప్రీం' తీర్పుపై ఆ ఎమ్మెల్యేలతో పాటు, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. రేపు ఉదయమే తీర్పు వచ్చే అవకాశముంది.

# విద్యుత్ శాఖలో ప్రక్షాళన!

-మొదటిపేజీ తరువాయి

కోసం సంస్కరణలు చేపట్టాలి. కొత్త డిస్కం ఏర్పాటు వల్ల ఇప్పుడున్న విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరు మెరుగుపడి.. జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుంది. డిస్కంల పునర్వ్యవస్థీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడున్న రుణభారం తగ్గించాలి. రుణాలపై పది శాతం వరకు వడ్డీలు చెల్లిస్తూ డిస్కంలు డీలా పడ్డాయి. తక్కువ వడ్డీలు ఉండేలా రుణాలను రీస్ట్రక్చర్ చేసుకునేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్ సంస్థల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తేవాలి. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం అనువైన భవనాలను గుర్తించే బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలి" అని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అనూహ్య రీతిలో బ్రిటన్ గగనతలం మూసివేత

నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ (ఎన్ఏటీఎస్)లో సాంకేతిక సమస్య కారణంగా బుధవారం సాయంత్రం బ్రిటన్ గగనతలం మొత్తం మూసివేయాల్సి వచ్చింది. ఈ సమస్య వల్ల బ్రిటన్ నుంచి బయలుదేరే అన్ని విమానాలు నిలిచిపోయాయి దీంతో విమానాశ్రయాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్ఏటీఎస్ ఇంజనీర్లు ఈ సాంకేతిక సమస్యను పరిష్కరించి, లండన్ ప్రాంతంలో సాధారణ కార్యకలాపాలను పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ సమస్య వల్ల సంభవించిన అంతరాయాలను తగ్గించేందుకు విమానయాన సంస్థలు మరియు విమానాశ్రయాలతో కలిసి పనిచేస్తున్నామని ఎన్ఏటీఎస్ తెలిపింది. ఈ అంతరాయం వల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎన్ఏటీఎస్ క్షమాపణలు తెలియజేసింది. ఈ సంఘటన లండన్‌లోని హీత్రూ, గాట్విక్, స్టాన్‌స్టెడ్, లూటన్, సిటీ, సౌతెండ్ వంటి ఆరు ప్రధాన విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం చూపింది. హీత్రూ విమానాశ్రయం ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాల్లో ఐదవ స్థానంలో, యూరప్‌లో మొదటి స్థానంలో ఉంది. ఈ సాంకేతిక సమస్య కారణంగా వేలాది మంది ప్రయాణికులు ఆలస్యం లేదా రద్దు అయిన విమానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో కూడా ఎన్ఏటీఎస్ సిస్టమ్‌లో సాఫ్ట్‌వేర్ సంబంధిత సమస్యలు తలెత్తాయి. 2023 ఆగస్టులో జరిగిన ఒక సాంకేతిక లోపం వల్ల విమాన షెడ్యూల్‌లు మాన్యువల్‌గా ప్రాసెస్ చేయాల్సి వచ్చింది, దీంతో దాదాపు 7,00,000 మంది ప్రయాణికులు ప్రభావితమయ్యారు. ప్రస్తుత సమస్యను త్వరగా పరిష్కరించినప్పటికీ, పూర్తి సాధారణ స్థితి నెలకొనే వరకు కొంత ఆలస్యం తప్పదని అధికారులు తెలిపారు. ప్రయాణికులు తమ విమాన స్థితిని తెలుసుకోవడానికి విమానయాన సంస్థలను, విమానాశ్రయాలను సంప్రదించాలని అలర్ట్ జారీ చేశారు.

# జాతీయ ప్రయోజనాలను రక్షించుకోవడానికి అన్ని చర్యలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం సుంకం విధిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, భారత కేంద్ర ప్రభుత్వం స్పందించింది. జాతీయ ప్రయోజనాలను రక్షించుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం భారత ఎగుమతులపై ప్రభావం చూపే అవకాశం ఉందని, అయినప్పటికీ దీనిని ఎదుర్కోవడానికి తగిన వ్యూహాలను రూపొందిస్తామని తెలిపింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకం వల్ల భారత్ నుంచి ఉక్కు, అల్యూమినియం, ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్ వంటి రంగాల ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ సవాలును అధిగమించేందుకు భారత్ ఇతర వాణిజ్య భాగస్వాములతో చర్చలు జరపడం, ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించడం వంటి చర్యలు చేపట్టనున్నట్టు సంకేతాలు వెలువరించింది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులు స్పందిస్తూ, "మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, దేశీయ పరిశ్రమలను పరిరక్షించడానికి అవసరమైన అన్ని అడుగులూ వేస్తాం. అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు అనుగుణంగా ముందుకు సాగుతాం" అని పేర్కొన్నారు. ఈ సుంకం విధానం అమలులోకి వస్తే, భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపై దీర్ఘకాలిక ప్రభావం ఉండొచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అయితే, భారత్ తన వాణిజ్య వ్యూహాలను సమీక్షించి, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకునే దిశగా కృషి చేస్తుందని కేంద్రం స్పష్టం చేసింది.

# నాతో డీల్ చేయండి.. ప్రధానమంత్రి వస్తే ఇబ్బంది అవుతుంది!

'ఆపరేషన్ సిందూర్'పై రాజ్యసభలో చర్చ సందర్భంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనతో డీల్ చేయాలని, ప్రధానమంత్రి వస్తే ఇంకా ఇబ్బందిపడతారంటూ విపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనకపోవడాన్ని విపక్షాలు ప్రశ్నించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీ హాజరుకాకపోవడాన్ని ప్రశ్నించారు. అమిత్ షా ప్రసంగిస్తుండగా విపక్షాలు వాకౌట్ చేశాయి. అమిత్ షా మాట్లాడేందుకు నిలబడగానే విపక్షాలు ఆందోళనకు దిగాయి. సభలో ప్రధానమంత్రి మాట్లాడాలని డిమాండ్ చేశాయి. పీఎం.. పీఎం అంటూ నినాదాలు చేశాయి. అమిత్ షా స్పందిస్తూ, నరేంద్ర మోదీ కార్యాలయంలోనే ఉన్నారని, ఈ వ్యవహారంపై అన్ని విషయాలను తనతో చెప్పారని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రధాని సభకు రాకపోతే సభను అవమానించడమేనని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు ప్రాంగణంలోనే ఉండి సభకు రాకపోవడం సరికాదని ఆయన అన్నారు. అమిత్ షా స్పందిస్తూ, ప్రధానమంత్రి గురించి అడిగే వారి బాధను తాను అర్థం చేసుకోగలనని, కానీ ఆయన కార్యాలయంలోనే ఉన్నారని పేర్కొన్నారు. అన్ని విషయాలపై తాను మాట్లాడి, పూర్తి స్పష్టత ఇస్తున్నప్పుడు ప్రధానమంత్రి నుంచి వినాలని అనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధానమంత్రి వస్తే మీకు ఇంకా ఇబ్బంది అవుతుందని సున్నితంగా హెచ్చరించారు.

# నకిలీ వే బిల్లులు.. కేషన్ ఇండస్ట్రీస్ రూ.100 కోట్ల జీఎస్టీ మోసం

**హైదరాబాద్:** నగరంలోని కేషన్ ఇండస్ట్రీస్ భారీ జీఎస్టీ మోసానికి పాల్పడింది. ఆ కంపెనీ రూ.100కోట్లకుపైగా మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. బుధవారం ఆ పరిశ్రమ గోదాముల్లో వాణిజ్య పన్నులశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఈ కంపెనీ కాపర్ వస్తువులు తరలించకుండానే నకిలీ వే బిల్లులు సృష్టించినట్లు గుర్తించారు. ఖాళీ వాహనాలను తెలంగాణ-మహారాష్ట్ర మధ్య నడిపించినట్లు, డాక్యుమెంట్లలో భారీగా సరుకుల రవాణా జరిగిందని చూపినట్లు తనిఖీల్లో తేలింది. ఈ నకిలీ బిల్లులతో రూ.33.20 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్లు జీఎస్టీ అధికారులు తెలిపారు.

## ఘనంగా సర్పంచ్ లావణ్య పుట్టినరోజు వేడుకలు..

**భవిత దివ్యాంగ విద్యార్థులకు భోజనం ఏర్పాట్లు..**



సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఆలమూరు. మండల కేంద్రమైన ఆలమూరు గ్రామ సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా పుట్టినరోజు వేడుకలు సోమవారం భవిత దివ్యాంగుల పాఠశాల నందు, గ్రామ పంచాయతీ వద్ద ఘనంగా నిర్వహించారు.ముందుగా గ్రామపంచాయతీలోను, భవిత కేంద్రం నందు ఆమె కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేయగా సిబ్బంది,విద్యార్థులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం దివ్యాంగ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్య కిరణ్, విజయలక్ష్మి, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 7,8,వార్డ్ సిసి రోడ్లు డ్యామేజ్ పనులను తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి...

**17 లక్షలు గ్రాండ్ శాంక్షన్ అయ్యి మూడు నెలలు పూర్తయిన మరమ్మత్తులు చేపట్టిని మున్సిపల్ అధికారులు...**

**సిసి రోడ్లు మరమ్మత్తులు తక్షణమే ప్రారంభించాలి...**

**మందపల్లి రవి మున్సిపల్ అధికారులను డిమాండ్..!**



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట. మండపేట పురపాలక సంఘం పరిధిలో ఉన్న ఏడవ మరియు ఎనిమిదవ వార్డులో మెయిన్ రోడ్ డ్యామేజ్ అయిన సిసి రోడ్లు మరియు సిసి డ్రైను వెంటనే పరిష్కరించాలని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ మండపేట మునిసిపల్ సిబ్బందిని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ కోరారు. సాధారణ నిధులతో 17 లక్షలు గ్రాండ్ శాంక్షన్ అయ్యి మండపేట టౌన్ 30 వార్డులో పనిచేయవలసి పనులను మందపల్లి యాకోబు ఇంటి ముందు సీసీ రోడ్ మరియు డ్రైను సైడ్ వాల్ డ్యామేజ్, రామాలయం గుడి పక్కన సిసి రోడ్ డ్యామేజ్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం ఎదుట కలవాట్ సైడ్ వాల్ డామేజ్ రోడ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట సిసి రోడ్ డ్యామేజ్ రోడ్డు, పల్లెటి సత్తియ్య ఇంటి పక్కన సిసి రోడ్ డ్యామేజ్ పూర్తిగా పాడైపోయి ఉన్న రోడ్లను మున్సిపల్ అధికారులు మూడు నెలల అయినా ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు అని మందపల్లి రవి పేర్కొన్నారు. ప్రతిరోజు నిత్యం రోజంతా ఆటో గాని,లారీలు గాని, కార్లు గాని, బాట సారులు గాని, ఎండిఓ ఆఫీస్ రోడ్డు వెళ్లే దారిలో చాలా ప్రమాదకరంగా సిసి రోడ్డు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకోమని మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ ని రవి అధికారులను డిమాండ్ చేశారు.ఇప్పటికీ ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం వైఖరిని తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధించి ఫోటోలు అధికారులకు మందపల్లి రవి అందజేసి తక్షణమే సీసీ రోడ్లు పనులు నిర్మించాలని కోరారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక..



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. రావులపాలెం.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న “” బాబు షూరిటీ మోసం గ్యారంటీ “” కార్యక్రమం ఈరోజు కొత్తపేట నియోజకవర్గంలో రావులపాలెం మండలంలో మండల బూత్ మేనేజర్ కర్రి గోవింద కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండలం నూతన మండల కన్వీనర్ గా బొక్కా కరుణాకర్ గారిని నియమించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆయనతో పాటు కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు సిరిపురపు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు , చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీలో శాంతి భద్రతలపై వైయస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి ఆందోళన

**లోక్ సభలో రూల్ 377 ద్వారా కేంద్రం దృష్టికి**
**మిదున్ రెడ్డి అక్రమ అరెస్టు అంశం**

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక స్పెషల్ ఫోకస్ .



ఆంధ్రప్రదేశ్‌లో క్షీణించిన శాంతి భద్రతల అంశాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం మేటర్ అండర్ రూల్ 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు క్షీణించాయని, పరిస్థితి విషమంగా మారిందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రమాదకరమైన దాడి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఈ సమావేశాలలో తనతో పాటు ఉండాల్సిన తన సహచరుడు, రాజంపేట ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పి.వి.మిథున్ రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేయడం గురించి ప్రస్తావించారు. ఇదొక్క సంఘటనే కాదని, ఇవన్నీ కుట్రల శ్రేణిలో భాగమని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం, ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిని బెదిరించడం, పోలీసు యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం, ఇవన్నీ రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలుగా భావించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడం మాత్రమే కాకుండా, న్యాయం, సమానత్వం, ప్రాతినిధ్య పరంగా పాలన అనే సూత్రాల ఉల్లంఘన అని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలన కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, రాజ్యాంగం అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలి ఎంపీ కోరారు.

## ప్రకాశం జిల్లాలో పర్యటించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

(సామాన్యుడి అస్త్రం దినపత్రిక : డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ )



ప్రకాశం జిల్లా కంభం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చమిచ్చిన కంభం సర్పంచ్ పల్నాటి బోదయ్య. ఈ సందర్భంగా సర్పంచ్ బోదయ్య కలెక్టర్ దృష్టికి కంభం హైవే రోడ్ల కాల్వల సమస్యలు, ఇంకా కంభం గ్రామ పంచాయతీలోని సమస్యలపై గౌరవ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశానని మీడియాకు తెలియజేశారు.

## వాడపల్లి అన్నదానం,ప్రసాదం తయారీలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల సంతృప్తి


సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. వాడపల్లి. కోనసీమ తిరుమల శ్రీ వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అన్న ప్రసాదం తయారీ, లడ్డు,పులిహొర ప్రసాదాల తయారీ, ఆర్వో వాటర్ ప్లాంట్ తదితర కేంద్రాలను ఉభయగోదావరి జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీఏబి నందాజీ, జిల్లా ఫుడ్స్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ వై రామయ్య బుధవారం పరిశీలించారు. ప్రసాదాల తయారీ కేంద్రాన్ని, అన్న ప్రసాదం కేంద్రాలను సందర్శించి ప్రసాదాల తయారీ పట్ల అక్కడ ఉన్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం అనంతరం వారికి వేద ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాల్గొన్నారు.

## టైర్ పేలి డివైడర్ ని ఢీ కొట్టిన కారు

(సామాన్యుడి అస్త్రం దినపత్రిక : బాపట్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్)



బాపట్లజిల్లా, మార్టూరు మండలంలోని జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం కారు టైరు పేలడంతో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టింది ఈ ప్రమాదంలో అటుల్ ఆటో విజయవాడ సేల్స్ మేనేజర్ రామారావు గాయపడ్డారు. వర్షంలో ప్రయాణిస్తున్న సమయంలో ఫ్లై ఓవర్ వద్ద ఘటన జరిగింది. ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో మేనేజర్ శ్రీధర్ సురక్షితంగా బయటపడ్డారు.

## తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మాజీ సి.ఎం వై.ఎస్ జగన్ ను కలిసిన రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు

సామాన్యుడి అస్త్రం దినపత్రిక అనకాపల్లి జిల్లా, పరవాడ జూలై 30:



విజయవాడ తాడేపల్లి వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇటీవేల రాష్ట్ర నూతన కమిటీ లో రాష్ట్ర కార్యదర్శి (అనకాపల్లి పార్లిమెంట్ సహాయ పరిశీలికులు ) గా నియమించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ తో సత్కరించిన రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు (అనకాపల్లి పార్లమెంట్ సహాయ పరిశీలకులు) గా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మరియు రాష్ట్ర కో ఆర్డినెటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి కి, ఉత్తరాంధ్ర జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబుకి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ కి, పార్టీ %రాజ% సభ్యులు బూడి ముత్యాల నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతూ నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ మీ ప్రతి అడుగు లో భాగస్వామిని అవుతూ పార్టీ అభివృద్ధి కి శాయశక్తులా కృషి చేస్తాను అని తెలియజేసారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యర్రగుంట అయ్యప్ప.

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట.
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మండపేట కు చెందిన యర్రగుంట అయ్యప్ప నియమితులయ్యారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సహకారంతో అయ్యప్ప కు ఈ పదవి దక్కింది. ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కాగా తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలకు పూర్తి న్యాయం చేస్తానని, వచ్చే ఎన్నికల్లో మండపేట ఎమ్మెల్యే గా తోట త్రిమూర్తులు గెలుపుకు అహర్నిశలూ కృషి చేస్తానని అయ్యప్ప పేర్కొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న మార్గదర్శి ఫౌండేషన్

**స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి..!**



సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

తూర్పుగోదావరి జిల్లా, రాయవరం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న మార్గదర్శి ఫౌండేషన్ స్కూల్ పై కఠిన చర్యలు తీసుకోవాలి. అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుస్తున్న పాఠశాలలపై ప్రభుత్వ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వారి తప్పులను దాచిపెట్టి చూసి చూడనట్టు వ్యవహరించడం అధికారులకు అలవాటుగా మారిపోయింది అని జిల్లా అధ్యక్షులు వెంకట్ అన్నారు.. రాయవరం మండలం మాచవరం గ్రామంలోని మార్గదర్శి ఫౌండేషన్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా 7 వ తరగతి వరకు మాత్రమే అనుమతులు ఉన్న 10 వ తరగతి వరకు చెప్తున్నారు, అలాగే రేకుల షెడ్డులో తరగతులు నిర్వహిస్తున్నారు, ఇదే స్కూల్ ప్రిన్సిపాల్ జయరాజు వారి దగ్గర చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని గర్భిణీని చేసి పరారీ అయ్యారు అని విద్యార్థిని తల్లితండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది, మహిళా విద్యార్థినిలకు రక్షణ లేనటువంటి ఇలాంటి స్కూల్స్ అనుమతులు రద్దు చేసి సీజ్ చేయాలని కోరుతున్నాం, అలాగే ప్రిన్సిపాల్ జయరాజు ను అరెస్ట్ చేసి కటినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, సహాయ కార్యదర్శి సాయిరాం, రామచంద్రపురం టౌన్ అధ్యక్షులు విజయ్, శరత్ ,చందు పాల్గొన్నారు..

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ రబ్బాని.



సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట.
రాష్ట్ర ప్రభుత్వ సబ్ ఆర్డినేట్ కమిటీ చైర్మెన్ గా నియమితులైన మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను మండపేట మైనార్టీ నాయకులు అభినందించారు. మండపేట విజయ లక్ష్మి నగర్ లోని వైసిపి కార్యాలయం లో సోమవారం తోట త్రిమూర్తులు ను కలిసి తమ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ రబ్బానీ నేతృత్వంలో ముస్లిం నాయకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోట త్రిమూర్తులు నాయకత్వం లో వచ్చే మున్సిపాల్టీ, అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. తిరిగి జగన్ ముఖ్యమంత్రి కావడం, ఈ నియోజకవర్గం లో తోట త్రిమూర్తులు ఎమ్మెల్యే గా ఎన్నిక కావడం తథ్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో టౌన్ వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ మొహిద్దిన్, నాయకులు సాహస్తే హుస్సేన్ ,షేక్ ఖలీల్, హెచ్ఎంటి అల్తాఫ్, సర్కార్, షేక్ అర్షద్ లు పాల్గొన్నారు.

## మార్కాపురం ఆర్టీవో ఆర్టీవో చందన హెచ్చరిక

(సామాన్యుడి అస్త్రం దినపత్రిక : డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)




ప్రకాశం జిల్లా,మార్కాపురం ఆర్టీవో కార్యాలయంలో ప్రెస్ మీట్‌లో ఆర్టీవో చందన మాట్లాడుతూ, జూలై 31లోగా త్రైమాసిక పన్ను చెల్లించని వాహనాలపై సీజ్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినియోగంలో లేని వాహనాలను వెబ్‌సైట్‌లో నమోదు చేస్తే పెనాల్టీ తప్పిస్తారని చెప్పారు. రోడ్ సేఫ్టీపై ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్‌లోడింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. స్కూల్ బస్సులకు ఫిట్నెస్, లైసెన్స్ తప్పనిసరి అని, ఫిట్‌నెస్ లేని 95 బస్సులపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. 15 ఏళ్ల వయస్సు పైబడిన వాహనాలను విద్యార్థుల రవాణాకు వాడరాదని హెచ్చరించారు.

# కాల్పుల విరమణకు పాక్ అడుక్కుంది

కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ పార్లమెంట్ వేదికగా మరోసారి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా బుధవారం రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని వ్యాఖ్యానించారాయన. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి తెలియజేశాం. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం 'సిందూర్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌తో ధ్వంసం చేసింది. కాల్పుల విరమణకు పాకిస్థాన్ అడుక్కుంది. అంతేగానీ కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదు అని అన్నారాయన. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఎలాంటి సంభాషణలు జరగలేదని జై శంకర్ వివరించారు. ఆ



సమయంలో చాలా దేశాలు దౌత్యానికి ముందుకొచ్చాయి. కానీ, జోక్యం సరికాదని ఆయా దేశాలకు చెప్పాం అని జైశంకర్ అన్నారు. "వాళ్లకు(ప్రతిపక్షాలకు) ఒక్కటే చెప్పదల్చుకున్నా.. ఏప్రిల్ 22 నుంచి జూన్ 16 మధ్య ఆ ఇద్దరు నేతలకు ఒక్క ఫోన్ కాల్ సంభాషణ జరగలేదు" అని స్పష్టం చేశారాయన. మే 9వ తేదీన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. పాక్ నుంచి దాడులు జరగవచ్చని హెచ్చరించారాయన. అయితే అలాంటి పరిస్థితి వస్తే భారత్ నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉంటుందని మోదీ వాన్స్‌తో చెప్పారు. ఆర్టికల్ 370, సింధూ జలాల ఒప్పందం.. నెహ్రూ పాలనలో జరిగిన ఈ తప్పిదాలను మోదీ సర్కార్ ఇప్పుడు సరిదిద్దుతోంది. ఉగ్రవాదాన్ని గ్లోబల్ ఎజెండాలో చేర్చడం ప్రధాని మోదీ వల్లే సాధ్యమైంది అని జైశంకర్ అన్నారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని, పాక్ ఉగ్రవాదాన్ని విడిచిపెట్టేదాకా ఈ పరిస్థితి ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారాయన.

# జీఎస్ఎల్‌వీ ఎఫ్16 ప్రయోగం సక్సెస్

**నెల్లూరు:** ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్‌వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. దీంతో ఈ ప్రయోగం విజయవంతమైంది. నింగిలోకి వెళ్లిన నిస్సార్ ఉపగ్రహం భూమిని స్కాన్ చేయడం ప్రారంభించింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) తొలిసారిగా సంయుక్తంగా రూపొందించిన నాసా-ఇస్రో సింథటిక్ ఆపార్చర్ రాడార్ (నిసార్) అనే ఉపగ్రహం నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్‌వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు ఈ ప్రయోగం ప్రారంభమైంది జియో సింక్రనస్ లాంచింగ్ వెహికల్ (జీఎస్ఎల్‌వీ ఎఫ్16) రాకెట్ ద్వారా 2,392 కేజీల బరువు కలిగిన నిసార్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు ఇస్రో సైంటిస్టులు . 98.40 డిగ్రీల వంపుతో భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య-సమకాలిక కక్ష్యలోకి నిసార్‌ను ప్రవేశపెట్టారు. భూగోళాన్ని పరిశోధించేందుకు ఎంతో దోహదపడే ఈ ఉపగ్రహం సుమారు 10 ఏళ్లు పాటు సేవలు అందిస్తుంది. భూ కదలికలను నిశితంగా పరిశీలించేందుకు... దాదాపు 11 వేల 200 కోట్ల రూపాయలతో వ్యయంతో నాసా, ఇస్రో సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి.




**భవిష్యత్తులో ఇస్రో-నాసా కలిసి మరిన్ని ప్రయోగాలు..**

ఈప్రయోగం సందర్భంగా ఇస్రో, నాసా బంధం బలపడి రాబోయే కాలంలో మరో మూడు ప్రయోగాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఒప్పందం చేసుకున్నామని ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.నారాయణన్ పేర్కొన్నారు. అలాగే, చంద్రయాన్-4 ప్రయోగ పనులకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి గగన్‌యాన్-1 పేరుతో ప్రయోగం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పీఎస్ఎల్‌వీ సిరీస్‌లో కూడా మరో నాలుగు ప్రయోగాలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## కోర్టు గది సరిపోదు.. క్రికెట్ స్టేడియం కావాలేమో..!

# సెంథిల్ బాలాజీ కేసులో సుప్రీం వ్యాఖ్యలు!

తమిళనాడు ప్రభుత్వం తీరుపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. మాజీ మంత్రి వీ సెంథిల్ బాలాజీ ప్రమేయం ఉన్న ఉద్యోగ కుంభకోణంపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి మాజీ మంత్రి డబ్బులు తీసుకున్నట్లుగా అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చి ధర్మాసనం తమిళనాడు సర్కారుపై మండిపడింది. ప్రభుత్వం కావాలనే విచారణను ఆలస్యం చేస్తున్నట్లుగా కనిపిస్తోందని మండిపడింది. ప్రభుత్వం కేసును మూసివేసేందుకు ప్రయత్నిస్తే.. న్యాయశాఖ అడ్డుకుందంటూ మందలించింది. ఈ కేసులో 2000 మంది నిందితులు, 500 మంది సాక్షులుగా ఉన్నారన్న ధర్మాసనం.. భారత్‌లో అత్యధిక మంది విచారణలో పాల్గొన్న కేసు ఇదే అవుతుందేమోనని వ్యాఖ్యానించింది. నిందితులందరికీ కోర్టు గది సరిపోదని.. ఓ క్రికెట్ స్టేడియం కావాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. నిందితుడు, సాక్షుల పూర్తి వివరాలు సమర్పించాలని సర్వోన్నత న్యాయస్థానం తమిళనాడు సర్కారును ఆదేశించింది. బాలాజీ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ విచారణకు హాజరయ్యారు. అన్నాడీఎంకే హయాంలో సెంథిల్ బాలాజీ రవాణాశాఖ మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి లంచం తీసుకున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఈ మేరకు ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఆయన స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీలో చేరి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రవాణాశాఖ కేసులో ఆయనను ఈడీ 2023లో అరెస్టు చేసింది. దాదాపు ఏడాదికిపైగా ఆయన జైలులో



ఉన్నారు. బెయిల్‌పై వచ్చాక ఆయనకు స్టాలిన్ ప్రభుత్వం ఆయనను మంత్రిగా బాధ్యతలు అప్పగించింది. తాజాగా ఈ కేసు సుప్రీంకోర్టు వరకు చేరడంతో ఆయన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇంతకు ముందు ఈ కేసులో మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కుంభకోణంలో 2వేలమందికి పైగా నిందితులుగా పేర్కొంటూ.. బాలాజీకి సంబంధించిన కేసుల విచారణను ఆలస్యం చేయడానికి తమిళనాడు ప్రభుత్వం చేసిన ప్రయత్నంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ కేసులో బెయిల్ మంజూరైన కొద్దిరోజులకే తిరిగి మంత్రిగా నియమించడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. గత ఏడాది సెప్టెంబర్ 26న బెయిల్ రాగా.. 29న ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్టాలిన్ కేబినెట్‌లో గతంలో నిర్వహించిన శాఖలనే మళ్లీ కేటాయించారు.

# అప్పటిలోగా పాక్ లింకులేంటో చెప్పాలి

## గౌరవ్ గొగోయ్‌కు హిమంత హెచ్చరిక

**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్‌తో లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ సతీమణికి ఉన్న సన్నిహిత సంబంధాలేమిటని అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ ప్రశ్నించారు. సెప్టెంబర్ 10వ తేదీలోగా ఆ వివరాలను బహిర్గతం చేయకపోతే.. ఆమెపై రాష్ట్రం ప్రస్తుతం జరుపుతున్న దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థకు బదిలీ చేస్తానని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంలో లోతైన విచారణ అవసరమని భావించి.. తమ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీనిని ఈ ఏడాది ద్వితీయార్థంలో ఎన్ఐఏకు బదిలీ చేయాలని సూచిస్తానని చెప్పారు. గొగోయ్ సతీమణి ఎలిజిబెత్ కోల్‌బర్న్ పాకిస్థాన్‌ను పలు మార్లు సందర్శించారని భాజపా ఆరోపించింది. అంతేకాదు.. ఆ దేశ జీతం పై పనిచేస్తున్నారంటూ విమర్శించింది. పార్లమెంట్‌లో కూడా ఈ



అంశం చర్చకు వచ్చింది. దీనిపై గౌరవ్ కూడా సమాధానం చెబుతూ "ప్రధాని మోదీ పాక్‌కు వెళ్లకముందే ముందే అక్కడికి వెళ్లాను. ఆ విషయాన్ని ఆయన (అమిత్‌షా) ఎందుకు ప్రస్తావిస్తున్నారో తెలియడంలేదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను దాచిపెడుతోందని పేర్కొన్నారు. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ మన దేశంపై పాక్ కుట్రలను సాగనివ్వకూడదని గౌరవ్ గొగొయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో ప్రభుత్వం చెప్పలేదన్నారు. ఆపరేషన్లో మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? సైనిక చర్య నిలిపివేతకు ఎవరి ముందు మోదీ లొంగిపోయారు? పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకునేది ఎప్పుడు?.. అనేవి వివరించాలని డిమాండ్ చేశారు. దేశానికి, సైన్యానికి అనుకూలంగానే తాము మాట్లాడుతున్నామని, శత్రువులుగా మాత్రం తమను పరిగణించవద్దని అన్నారు. ఈ వ్యాఖ్యల తర్వాత హిమంత బిశ్వశర్మ హెచ్చరికలు వెలువడటం గమనార్హం.

## భారత్‌పై 25% సుంకాలు విధించిన ట్రంప్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు చెప్పారు. అమెరికా వస్తువులపై



భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు. "భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి" అని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీవల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

## 'నో హెల్మెట్.. నో పెట్రోల్'




**ఇంటర్నెట్ డెస్క్:** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల్ని నియంత్రించేందుకు మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ జిల్లా యంత్రాంగం కీలక చర్యలకు సిద్ధమైంది. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుల వద్దకు వస్తే.. వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనుంది. ఈ నిర్ణయం ఆగస్టు 1 నుంచే అమలులోకి వస్తుందని అధికారులు బుధవారం వెల్లడించారు. మంగళవారం జరిగిన సమావేశంలో రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులను బుధవారం జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించేలా, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్టులు పెట్టుకొనేలా ఇందౌర్‌లో ఓ క్యాంపెయిన్ చేపట్టాలని సప్రే ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుంచి ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లేకుండా వస్తే పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిరాకరించనున్నట్లు ఇందౌర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ సింగ్ తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే.. సంబంధిత పెట్రోల్ బంకులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఏడాది జైలు శిక్ష లేదా రూ.5వేల జరిమానా లేదా రెండూ ఉండే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇందౌర్ రోడ్లపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఉల్లంఘనులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసిన నేపథ్యంలో ఇందౌర్ జిల్లా యంత్రాంగం కఠినచర్యలకు ఉపక్రమించింది.

## సింధూ నదిలో పడిపోయిన ఐటీబీపీ బస్సు..

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ఐటీబీపీ(ఇండో-టిబెటియన్ బోర్డర్ పోలీసులు) ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. వర్షాల కారణంగా అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో పోలీసు సిబ్బందికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల ప్రకారం.. జమ్ముకశ్మీర్‌లోని గందేర్‌బల్ జిల్లాలో ఐటీబీపీ సిబ్బంది ప్రయాణిస్తున్న బస్సు అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదం నుంచి సిబ్బంది, బస్సు డ్రైవర్ తప్పించుకున్నారు. అతి కష్టం మీద వారంతా బయటకు వచ్చారు. గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం కారణంగా సింధూ నది నీటిలో బస్సు మునిగిపోయింది. అయితే, భారీ వర్షాల కారణంగా వాహనం అదుపుతప్పినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సిబ్బందికి సంబంధించిన గన్స్, వస్తువులు నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు మూడు గన్స్‌ను వెతికిపట్టుకున్నట్టు సమాచారం. ఇక, ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.




## కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజేయంద్ర



కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత కలహాలు రోజురోజుకు పెరుగుతున్నట్లుగా ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర చేసిన వ్యాఖ్యలతో ఆ రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత కలహాలను ఎదుర్కొంటోందని, పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిందన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పుడు ఎమ్మెల్యేల విశ్వాసాన్ని కోల్పోయారని, పార్టీలో భారీ గొడవ జరుగుతోందన్నారు. ఈ దీపావళికి కాంగ్రెస్‌లో పెద్ద ఊహించని ఘటన జరుగుతుందని ఆయన జోష్యం చెప్పారు. మేము ముందు నుంచీ చెబుతున్నామని విజయేంద్ర అన్నారు. మనకు వస్తున్న వార్తలు కాంగ్రెస్ పార్టీలో అంతా బాగాలేదని స్పష్టంగా చెబుతున్నాయన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోవచ్చు.. కానీ కాంగ్రెస్ అంతర్గత యుద్ధం ఇప్పుడే మొదలవుతుందన్నారు. అభివృద్ధి పనుల విషయంలో చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎంపై ఆగ్రహంగా ఉన్నారన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌ను సీఎంగా చేయాలని కోరుకుంటున్నారని.. మరికొందరు ఏసీసీఐ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కోరుకుంటున్నారన్నారు. కొందరు ఎమ్మెల్యేలు సిద్ధరామయ్యనే కొనసాగాలని అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిట్టనిలువునా చీలిపోయిందని.. ఎమ్మెల్యేలను ఒప్పించేందుకు సీఎం తమ ప్రాంతాల్లో రూ.50కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రకటించారని.. అయితే, ఇప్పటి వరకు ఆ నిధులు విడుదల కాలేదన్నారు. గత కొంతకాలంగా కర్నాటక కాంగ్రెస్‌లో సీఎం పీఠం మార్పులు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

## తహసీన్ పదవి విరమణ సందర్భంగా శాలువాతో సన్మానించిన యాకుబ్ పాషా






జనగామ,జులై 30 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు రాష్ట్ర ప్రోత్సాహక అవార్డు గ్రహీత వడ్లకొండ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ తహసీన్ పదవి విరమణ కార్యక్రమం జనగామ సాయిరాం కన్వెన్షన్ హాల్లో చాలా ఘనంగా జరిగింది ఈ సందర్భంగా జనగామ హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా తహిసీన్ కి శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట..ప్రణవ్

- హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన ప్రణవ్.
- వైద్య సదుపాయాలపై ఆరా
- ఆసుపత్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :





హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి చెరొక 15లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు కేటాయించామని,అవి పనులు పూర్తి అయ్యాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శానిటేషన్,మెయింటినేన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,100 డెలివరీలు ఈ మధ్య కాలంలో జరిగాయని,రోగులకు మరింత భరోసా ఇచ్చేలా సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.హాస్పిటల్ అభివృద్ధికి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి మరిన్ని నిధులు తీసుకొస్తామని అన్నారు.గతంలో ఉన్నదానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని,డాక్టర్ల కొరత లేకుండా చూసుకుంటామని దీనిపై కలెక్టర్,డి.ఎం.హెచ్.వో తో మాట్లాడామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంట్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గానుగుపహాడ్ చిటకోడూరు వంతెనలు నిర్మించాలని



జనగామ,జులై 30 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

గానుగుపహాడ్ చిటకోడూరు వంతెనలు నిర్మించాలని మూడవ రోజు చేసుకున్న రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు జనగామ కలెక్టరేట్ కార్యాలయం వద్ద గానుగుపహాడ్ చిటకోడూరు వంతెన లు నిర్మించాలని చేస్తున్న రిలే నిరాహారదీక్ష లు మూడవ రోజు కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ప్రభుత్వం,అధికారులు గానుగుపహాడ్ వంతెన కు చేసిన పనులకు బిల్లు చెల్లించాలని లేదంటే అగ్రిమెంట్ ప్రకారం తొమ్మిది నెలలలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు చీటకోడూరు కల్వర్టు మీద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ లు పిలవాలని అన్నారు.ఈ దీక్షలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్ మాదిగ, జేరిపోతుల శ్యామ్, పులి పవన్,దడిగే సందీప్, సలేంద్రి కొమురయ్య, ఐలెను,నర్సింహులు, ఉమకాంత్,రమేష్,కిరణ్,రఘు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు పోస్టులు పెట్టిన పుల్లూరి సంపత్ కుమార్‌పై ఫిర్యాదు

**చేసేది ప్రభుత్వ ఉద్యోగం.. సివిల్ వివాదంలో తలదూర్చి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు..**

**కొందరితో ముఠాగా ఏర్పాడి అల్లర్లు సృష్టిస్తున్న పుల్లూరి సంపత్ కుమార్..**

**నాపై వ్యక్తిగత కక్ష పెట్టుకున్న సంపత్ కుమార్... కోరపెల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య..**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి
హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్

తన పై,తన తల్లిగారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని, కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశిన కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య...కోరపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య వారి తల్లి అయిన బోయిని ఐలమ్మ పై పుల్లూరి సంపత్ కుమార్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని ఈ సందర్భంగా పత్రిక ప్రకటనలో తెలిపారు. ( టి జి ఎన్ పి డి సి ఎల్ ) లో ఎల్ ఎం ఓ, గా విధులు నిర్వహిస్తున్న పుల్లూరి సంపత్, కోరపల్లి గ్రామ రెవెన్యూ శాఖ పరిధిలో ని సర్వేనెంబర్ 913 లోని( 3- 10 )గుంటల భూమిని, డాక్యుమెంట్ నెంబర్( 3354 / 2009 ) మేము కొనుగోలు చేసిన భూమిపై, గత కొన్ని సంవత్సరాలుగా, కొంతమంది వ్యక్తులను కూడా పెట్టుకుని, ఒక్క ముఠా గా ఏర్పడి, తనని తన తల్లి గారి పై అసత్యపు ఆరోపణలు చేస్తూ, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ, రోడ్లపై ధర్నాలు, మరియు ప్రభుత్వ కార్యాలయం నందు నిరసనలు చేస్తూ, తనపై ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ, ప్రెస్ మీటు లు పెట్టి, తనని తానయొక్క తల్లి ని, కొన్ని అభ్యంతకరమైన పోస్టులు పెడుతూ, సమాజంలో తనని, చెడు వ్యక్తిగా చిత్రీకరిస్తూ, తన పౌర హక్కులను, ప్రాథమిక హక్కులను భంగం కలిగిస్తూ,వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు. పుల్లూరి సంపత్ వల్ల తనకి పరువు నష్టం ఎంతో జరిగింది అని, తనకి నోటీసులు కూడా పంపడం జరిగింది అని ఈ సందర్భంగా తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి, సివిల్ వివాదాల్లో తలదూర్చి, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా పుల్లూరి సంపత్ కుమార్ పై శాఖ పరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ కి మరియు( టీజీ ఎంపీడీసీఎల్ ఎస్ ఈ )) అలాగే ఆర్డీవోకి, జమ్మికుంట తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమి కాపాడండి

**ఫరూక్ నగర్ డిప్యూటీ ఎమ్మార్వో ఆనంద్ సింగ్ కు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘాల నేతలు**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్



ప్రభుత్వం కేటాయించిన "బంజార భవన్" భూమిని ఆక్రమణ నుండి కాపాడి హద్దు బందులు చూపించాలని కోరుతూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఫరూక్నగర్ మండల డిప్యూటీ ఎమ్మార్వో ఆనంద్ సింగ్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎల్ ఎస్ పి ఎస్ రాష్ట్ర నాయకులు మంగులాల్ నాయక్ గిరిజన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ శీను నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బాలు నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు శ్రీను నాయక్ తదితరులు మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గంలోనీ ఫరూక్నగర్ మండల పరిధిలోని గుండ్లకుంట గ్రామ రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 12/%ూ% ఒక ఎకరా ప్రభుత్వ భూమిని తేదీ 03-8-2023 జీవో నెంబర్ %చీఖ చీూ ూజు/బఔ%/ 176/2023-24 ద్వారా బంజారా భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించడంతోపాటు నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు అంచనా వేసి కేటాయించడం జరిగిందని అట్టి భూమిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా కబ్జా చేయడం జరిగిందని కావున బంజారా భవన్ భూమిని కబ్జా నుంచి కాపాడి బంజారా భవన్ నిర్మాణం కోసం హద్దు బందులు చూపించాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కోరుతున్నామని వారు అన్నారు లేని పక్షంలో గిరిజనులందుని ఏకం చేసి కబ్జా నుంచి తిరిగి తీసుకునే విధంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు..

# రెచ్చిపోతున్న 'పుష్ప రాజ్'లు...!





- ఇష్టం వచ్చినట్లు చెట్లు నరికి వ్యాపారం
- అడ్డుకున్న వారిపై బరితెగింపు మాటలు
- కేసులు పెడతాను అంటూ బెదిరింపులు
- ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు
- బుచ్చిగూడ పరిధిలో ఘటన

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

షాద్ నగర్ నియోజవర్గ పరిధిలో రోజురోజుకు అక్రమంగా చెట్లను నరికి వ్యాపారం చేసుకునే వారు పెట్రేగి పోతున్నారు. పుష్ప సినిమాను తలపించే మాదిరిగా ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేస్తూ.. భయభ్రాంతులకు గురి చేయడం వారికి అలవాటుగా మారింది. ఇటీవలే కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ గ్రామం వద్ద అక్రమంగా చెట్లు నరికిన సంఘటన మరవకముందే బుధవారం ఫరూఖ్ నగర్ మండలం బుచ్చిగూడా గ్రామ శివారులో పెద్ద ఎత్తున చెట్లను కొట్టి తరలించే ప్రయత్నం చేస్తుండగా గ్రామస్తులు వారిని అడ్డుకొని ప్రశ్నించారు. గతంలో పలుమార్లు కలప తరలింపుకు ప్రయత్నిస్తున్నట్టు తెలియగా పక్క రైతులు అడ్డుకున్నారు. బుధవారం గ్రామ శివారులో చెట్లను నరికి రెండు లారీల్లో లోడింగ్ చేస్తున్న సమయంలో పక్క పొలానికి చెందిన రైతు వెంకట్ రెడ్డి తన వ్యవసాయం పొలం వద్దకు వెళ్లే క్రమంలో దారీకి అడ్డంగా వాహనాలు నిలపడంతో వారిని ఇదేంటని ప్రశ్నించాడు. మీకు చెట్లను కొట్టే అనుమతి ఎవరిచ్చారని అటవీశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. ఈ నేపథ్యంలో సదరు కలపను తరలించడానికి వచ్చిన వ్యాపారి రైతుతో అమర్యాదగా మాట్లాడమే కాక కేసులు పెడతానని అల్టిమేటం జారీ చేయడం విడ్డూరకరమైన విషయం. అక్రమ కలప రవానా చేస్తున్నవారు ఇబ్రహీంపట్నం, జెపి దర్గాకు చెందిన వారిగా స్థానికులు తెలుపుతున్నారు. ఫారెస్ట్ అధికారుల నిఘ వైఫల్యం కారణంగానే కలపను తరలించకపోతున్న పుష్ప రాజ్ ల ఆకృత్యాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ వ్యాపారుల పరిస్థితిని చూసి అవాక్కయిన రైతు స్థానిక మీడియాతో పాటు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంఘటన స్థలానికి చేరుకున్నట్లు తెలుస్తుంది. అసలు నిత్యం ఈ రకంగా కలప రవాణా చేస్తున్న వ్యాపారులు ఎవరు...? ఎవరి అండ చూసుకొని వీరు ఇష్టారాజ్యంగా అనుమతులు లేకుండా పచ్చని చెట్లను నరుకుతూ పోతున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## నిరుపేదల కుటుంబాల్లో సంతోషం నింపుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ,జులై 30 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



ఇల్లు మంజూరు చేయించి పేదలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి. నిరుపేదల కోసం ఎమ్మెల్యే కోటా కింద ప్రభుత్వంతో మాట్లాడి ఇండ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన 28వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సమద్. ఈ సందర్భంగా 28వ వార్డ్ లో మంజూరైన లబ్ధిదారులు ఇల్లు నిర్మాణానికి ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ జనగామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న ఏకైక నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని అన్నారు. ఇల్లు రాక ఇబ్బంది పడుతున్న కొంతమంది నిరుపేదలకు ఎమ్మెల్యే కోటా కింద ఇండ్లు మంజూరు చేయించి పట్టాలు అందజేయడం జరిగిందని, జనగామ నియోజకవర్గం లో ప్రజలకు అండగా నిలిచి తన సొంత ఆసుపత్రిలో ఉచిత వైద్యం మరియు ఉచిత విద్య అందిస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు ఆఫీసర్ రాజశేఖర్, 28వ వార్డు కోర్డినేటర్ ఎండీ ఇస్మాయిల్, యూత్ అధ్యక్షులు ఎండీ సుమెర్ పాల్గొన్నారు.

## కనుల పండుగగా ఉపాధ్యాయులు ఉబ్బేటి. నారాయణ పదవి విరమణ వేడుక

ఘనంగా సత్కరించిన ఉపాధ్యాయులు,విద్యార్థులు, ప్రజాప్రతినిధులు





**హుకుంపేట (అల్లూరి జిల్లా) న్యూస్ :-**

అల్లూరి జిల్లా హుకుంపేట మండలం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల హిందీ ఉపాధ్యాయులు ఉబ్బేటి. నారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా విద్యార్థులు పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ఉబ్బేటి.నారాయణ విశిష్ట సేవలందించి ఎంతోమంది విద్యార్థులకు విద్యను అభ్యసించి విద్యా ప్రదాతగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని, ముఖ్యంగా మంచికి మారుపేరుగా అందరి మన్ననలు పొందిన ఉపాధ్యాయులు ఉబ్బేటి.నారాయణ అందరికీ మార్గదర్శిగా నిలిచిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. ముఖ్యంగా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే మానవ జీవితంలో మనం చేసే పని చేయాల్సిన పని సమయంకే చేయాలి క్రమం తప్పకుండా సమయం పాటించాలి అని, సమయం చాలా గొప్పదని మన పెద్దలు అంటుంటారు. ఆ విషయంలో మన ఉపాధ్యాయులు ఉబ్బేటి. నారాయణ మొదటి వ్యక్తి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని ఎందుకంటే ఆయన విధులు నిర్వహించిన ఇన్ని సంవత్సరాలలో ప్రతిరోజు పాఠశాలకు సమయానికి వచ్చి విద్యార్థులకు విద్యనభ్యసించే వారని అంతేకాకుండా విద్యార్థులకు కావలసినటువంటి పెన్నులు,పుస్తకాలు కూడా ఉచితంగా అందజేసేవారు, ముఖ్యంగా విద్యార్థులు అనారోగ్యం బారిన పడితే ఆయన సొంత డబ్బులతో వైద్యం చేయించి వారి బాగోగులు చూసుకునే ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమం కు హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబీకులు ఆయన దగ్గర విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆయనకు పూలమాలలు వేసి దుస్సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రతి ఉపాధ్యాయులు ఉద్యోగ రీత్యా పదవి విరమణ అవ్వడం తప్పనిసరి అయినప్పటికీ ఒక గొప్ప ఉపాధ్యాయుడు మాకు ఇక విద్యనభ్యసించారు అనే ఆలోచన చాలా బాధాకరంగా ఉందని విద్యార్థులు కన్నీటిపర్యం అయ్యారు.

## బెల్ట్ షాపులు వద్దు వైన్స్ షాపు ముద్దు..

పీసా చట్టం తిర్మనంలో అధిక సంఖ్యలో మద్దతు

ఎంఆర్పీ ధరలెకే మద్యం విక్రవించాలి

సమయ పాలన తప్పక పాటించాలి


వైన్స్ షాపు లోనే అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండాలి

**సామాన్యుడి అస్త్రం, గుండాల, జులై 30, :-**



గుండాల మండల కేంద్రంలో బుధవారం రోజున పిసా గ్రామ సభ నిర్వహించడం జరిగింది, గ్రామ సభకు అధికమోతంలో ప్రజలు, అధికారులు, రాజకీయనాయకులు హాజరైయ్యారు, పిసా గ్రామ సభలో భాగంగా వైన్స్ షాప్ నియమించడలో నిబంధహనాలను, పిసా చట్టం సభ్యులను, మరియు ప్రజలు, నిర్ణయం చేసారు, మండలంలో బెల్ట్ షాపులను నిర్మూలంచాలి, బెల్ట్ షాప్ లకు పర్మిషన్ ఇస్తే యం ఆర్ పి ధరలకు, అందేలా చూడాలి,వైన్స్ షాప్ లో అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నాడాలి, ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు, ఈకార్యక్రమంలో, గుండాల మండల ఎంపిడిఓ,దుగ్గుకూరి బాలరాజ్, సెక్రెటరీ, శ్యామ్ సుందర్ రెడ్డి, పిసా గ్రామ సభ కార్యదర్శి, గోవిందా నర్సింహారావు, మరియు జామరగూడెం, యాపలగడ్డ, మటన్ లంక్క, కొనవారిగూడెం, గుండాల, శాంతినగర్ కాలనీ, జగ్గాయిగూడెం, పోతురెడ్డిగూడెం, గ్రామాల ప్రజలు హాజరు అయ్యారు,

## ములుగు గ్రామానికి చెందిన తీగుళ్ల నెహ్రూ దారుణ హత్య



సిద్దిపేట జిల్లా : మండల కేంద్రమైన ములుగు గ్రామానికి చెందిన తీగుళ్ల నెహ్రూ దారుణ హత్య, చేతులు కాళ్ళు కట్టేసి హత్య.. మద్దూరు మండల్ గాగిల్లాపూర్ గ్రామ చెరువులో శరీరానికి రాళ్ళు కట్టి పడవేసిన దుండగుడు గత రెండు రోజులు క్రితం ఇంటి నుండి తప్పిపోయిన నెహ్రూల పిర్యాదు చేసిన పట్టించుకోకుండా పోలీసులు జాప్యం చేశారంటూ ములుగు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టిన నెహ్రూ కుటుంబీకులు,గ్రామస్తులు.

## నిరుపేదల కుటుంబాల్లో సంతోషం నింపుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




**జనగామ,జులై 30 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

ఇల్లు మంజూరు చేయించి పేదలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి. నిరుపేదల కోసం ఎమ్మెల్యే కోటా కింద ప్రభుత్వంతో మాట్లాడి ఇండ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన 28వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సమద్. ఈ సందర్భంగా 28వ వార్డ్ లో మంజూరైన లబ్ధిదారులు ఇల్లు నిర్మాణానికి ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ జనగామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న ఏకైక నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని అన్నారు. ఇల్లు రాక ఇబ్బంది పడుతున్న కొంతమంది నిరుపేదలకు ఎమ్మెల్యే కోటా కింద ఇండ్లు మంజూరు చేయించి పట్టాలు అందజేయడం జరిగిందని, జనగామ నియోజకవర్గం లో ప్రజలకు అండగా నిలిచి తన సొంత ఆసుపత్రిలో ఉచిత వైద్యం మరియు ఉచిత విద్య అందిస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు ఆఫీసర్ రాజశేఖర్, 28వ వార్డు కోర్డినేటర్ ఎండీ ఇస్మాయిల్, యూత్ అధ్యక్షులు ఎండీ సుమేర్ పాల్గొన్నారు.

## మరొకసారి చెల్లని చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

బ్యాంకులకు వెళ్లిన బాధితులు లబోదిబోమంటూ మండిపాటు

కాలం చేసిన చెక్కులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులు


SBI भारतीय स्टेट बैंक State Bank of India
Branch : Treasury Br., Hyderabad
IFS Code : SBIN0020916
GOVERNMENT OF TELANGANA TREASURY DEPARTMENT
Valid for Three Months from the date of instrument
0 3 0 5 2 0 2 5
Pay
Rupees रुपये Seven Thousand Five Hundred Only
अदा करें ₹ 7,500/-
खा. सं. A/c. No. PD A/c 02
Chargeable against Head of Account:- 8443-800-02
For CM Relief Fund
District Code : 2500
Treasury Code : 2505
DDO Code : 2502-0801-001
Trans ID :
Prefix : 25002505
Authorized Signature
50000 2391 20

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం శ్రీకాంత్**

హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ క్యాంప్ ఆఫీస్ లో వివిధ మండల గ్రామాలకు సంబంధించిన చెక్కులను అందజేసిన విషయం అందరికీ తెలిసినదే కానీ సంబంధిత ప్రజలకు అవి కాలం చెల్లని చెక్కులు అని తెలియకుండా వారికి సంబంధిత బ్యాంకులకు వెళ్లి డిపాజిట్ చేశారు మరుసటి రోజు తిరిగి వారికి సంబంధించిన చెక్కులను బ్యాంకు సిబ్బంది కాలం చేసిన చెక్కు ఇది ప్రస్తుతం చెల్లదు మీ చెక్కును తేదీ మార్చుకోండి అని తిరిగి వారికి చెక్కులను ఇచ్చినారు..

ప్రజలకు కాలం చెల్లిన చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇవ్వడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ మండిపడ్డారు

అమాయక ప్రజలకు ఇలాంటి పూర్తిగా కాలం చెల్లని చెక్కులను మాకు ఇవ్వడం ఏంటి అని కౌశిక్ రెడ్డిని విమర్శించారు

# ప్రజా పాలనలో అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు





**మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్**

అందరి ఆశీస్సులతో 15 నెలల కాంగ్రెస్ పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వేములనర్వ, పుట్టోని గూడ, తులవానిగడ్డ, కొత్తపేట, సుందరాపురం, కేశంపేట గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తూలవానిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన నేతలు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేస్తామని గొప్పగా చెప్పి ఎక్కడి పనులు అక్కడే వదిలేసి పోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమైవడంతో పాటు ప్రజలకు నరకం చూపించిన నేతలు బిఆర్ఎస్ వాళ్ళు అన్నారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన నాటి ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కట్టించిన పాపాన పోలేదని, మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో పరిపాలించిన నేతలు ప్రజల బాగోగులు మరచి కుటుంబ ఆస్తులు భూములు పెంచుకోవడానికి పరిమితమయ్యారని మండిపడ్డారు. గత ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పాటు చేయలేదని ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వారి సంక్షేమానికి డ్వాక్ర బిల్డింగులతో పాటు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం నాటి ఇందిరాగాంధీ స్ఫూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో పరిపాలించిన నేతలు మహిళలకు ఏమి చేశారో ఇప్పుడు పరిపాలిస్తున్న ప్రభుత్వం మధ్య తేడా గమనించాలని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 సంవత్స రాలు పరిపాలించి అప్పుల కుప్పగా మార్చిందన్నారు. గతంలో పరిపాలించిన ఎమ్మెల్యే ఇప్పుడు పరిపాలిస్తున్న ఎమ్మెల్యే మధ్య తేడాను ప్రజలు గమనించాలన్నారు. కొందరు బిఆర్ఎస్ నేతలు కాలేశ్వరం ప్రాజెక్టు, మద్యం కుంభకోణాలలో ఇరుక్కుని ఆంబోతుల రాష్ట్ర ముఖ్యమంత్రిని దూషించడం మానుకోవాలన్నారు. గతంలో మండలాన్ని పరిపాలించిన నాయకులు ఆక్రమాలకు పాల్పడితే,నేడు పార్టీలకతీతంగా పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని నాయకులందరూ కలిసికట్టుగా ఉండి సంక్షేమ అభివృద్ధి పథకాలు చేసుకోవాలని తెలిపారు.అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో కిష్టయ్య, తహసిల్దార్ ఆజాం అలీ, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ ,భాస్కర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, అనసూయమ్మ,గిరి యాదవ్, కరుణాకర్ రెడ్డి, నిర్దవెల్లి అమేర్, విజేందర్ రెడ్డి,రావుల పెంటయ్య, శ్రీనాథ్ ,కోడూరు రాములు,యారం భాస్కర్ రెడ్డి, తైద పర్వతాలు, సమీర్, వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు..

## బిజెపి పార్టీ నీ పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలి..!

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక :**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట. బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండపేట నియోజక వర్గ బిజెపి కన్వీనర్ కోటిపల్లి వివి సాయి రామ్ అన్నారు. రాయవరం మండలం లొల్ల గ్రామంలో నూతనంగా బీజేపీ జిల్లా పదవులు పొందిన నాయకులను ఆయన సత్కరించారు. బీజేపీ సంస్థాగత నియామకాలలో భాగంగా నూతనంగా జిల్లా కమిటీ నీ పార్టీ ప్రకటించింది. చాత్రాతి జానకి రాంబాబు రెండవసారి జిల్లా ఉపాధక్షులుగా ఎన్నికయ్యారు. ఉపాధక్షులుగా వెదురుపాక కు చెందిన పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీదేవి నియితులయ్యారు.జిల్లా కార్యవర్గ సభ్యులుగా తాపేశ్వరం కు చెందిన మాజీ మండల బిజెపి అధ్యక్షులు రాయి వీర్రాజు, మండపేట పట్టణానికి చెందిన తుమ్మలపల్లి సూర్యనారాయణ, కురకాలపల్లి కి చెందిన నరాల రాంబాబు, అంగర గ్రామానికి చెందిన మాజీ బిజెపి మండల అధ్యక్షులు తోరం రాము, జిల్లా బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ గా మండపేట పట్టణానికి చెందిన చుండ్రు భార్గవ్ సాయిరామ్ చౌదరి లను పార్టీ అధిష్టానం ప్రకటించింది.ఈ సందర్భంగా లొల్ల లో బీజేపీ అధ్యక్షులు శాకా దుర్గా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ కన్వీనర్ కె వి వి సాయిరామ్ ఆద్వర్యంలో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు కోటిపల్లి శ్రావణి, చింతా తమ్మిరెడ్డి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అంగర జనార్ధన స్వామి, ముప్పాటి కృష్ణ, ఈరెళ్ళ కృష్ణమూర్తి, మండపేట బిజెపి టౌన్ అధ్యక్షుడు నాళం పణి ప్రకాష్, మండపేట రూరల్ బీజేపీ అధ్యక్షుడు పాలిక రమణ, వెత్సా ప్రసాద్, అబ్బిరెడ్డి శాంతారావు, గుబ్బల గోవిందరాజులు, సీనియర్ నాయకులు బండారు సూరిబాబు, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి కోటిపల్లి కృష్ణమాచార్యులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు పందిరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట మండలం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక**



కొత్తపేట నియోజకవర్గంలో కొత్తపేట మండలం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం.కొత్తపేట.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న “” బాబు షూరిటీ మోసం గ్యారంటీ “” కార్యక్రమం ఈరోజు కొత్తపేట నియోజకవర్గంలో కొత్తపేట మండలంలో మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆయనతో పాటు కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు సిరిపురపు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ ,జడ్పీటీసీ, ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,చిర్ల అభిమానులు పాల్గొన్నారు.



## ఆ విషయంలో మేము పాస్ అయ్యాం : నాగవంశీ

'ఈమధ్య కాలంలో సినిమాలకు ఓపెనింగ్స్ రాబట్టడం పెద్ద ఛాలెంజ్ అయిపోయింది. ఆ పరంగా చూస్తే మేము(కింగ్‌డమ్) పాస్ అయ్యాం. బుకింగ్స్ బాగున్నాయి. మంచి వసూళ్లతో సినిమా ఘన విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను'అన్నారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే హీరోహీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్ కీలక పాత్ర పోషించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నాగ వంశీ మాట్లాడుతూ.. 'ఇది పూర్తిస్థాయి యాక్షన్ చిత్రం కాదు. గౌతమ్ తిన్ననూరి శైలి ఎమోషన్స్ ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే అంశాలతో తెరకెక్కిన గ్యాంగ్ స్టర్ డ్రామా ఇది. ఈ సినిమా కోసం సెట్స్ వేయలేదు. ఎక్కువ భాగం రియల్ లొకేషన్స్ లో షూట్ చేశాం. మా టీమ్ పడిన కష్టం మీకు తెర మీద కనిపిస్తుంది." అన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'జెర్సీ' సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' ఇది. ఈ చిత్రంలో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ప్రేక్షకులు 'కింగ్‌డమ్' ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి అనుభూతిని ఇస్తుంది." అన్నారు. 'విజయ్ లాంటి నటుడితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని భాగ్యశ్రీ బోర్సే అన్నారు.

## సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్..



## హీరో, దర్శకుడు నన్ను ట్రై చేశారు..
### నిత్యా మీనన్ షాకింగ్ కామెంట్స్



మల్టీటాలెంటడ్ యాక్టర్స్‌లో నిత్యా మీనన్ ఒకరు. అలామొదలైంది సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో సినిమాల స్పీడ్ తగ్గించింది. స్లో అండ్ స్టడీగా సినిమాలు చేసుకుంటూ వెళుతుంది. 'అలా మొదలైంది' నుంచి 'భీమ్లా నాయక్' వరకూ విభిన్న పాత్రలతో ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ రీసెంట్‌గా తమిళ స్టార్ విజయ్ సేతుపతితో కలిసి సార్ మేడమ్ అనే చిత్రం చేసింది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు తెలియజేస్తుంది. నిత్యా మీనన్, విజయ్ సేతుపతి జంటగా నటించిన సార్ మేడమ్ చిత్రం తమిళంతో పాటు తెలుగులో కూడా విడుదల కాబోతోంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో, సత్య జ్యోతి ఫిల్మ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఆగస్టు 1న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో నిత్యా మీనన్ పాల్గొంది. ఈ సందర్భంగా పెళ్లిపై ఆమెకు ప్రశ్న ఎదురైంది. దానికి సమాధానంగా నన్ను విజయ్ సేతుపతి గారు, దర్శకుడు పాండిరాజ్ గారు చాలా ట్రై చేశారు" అని నవ్వుతూ చెప్పింది. అయితే ఇది కొంచెం డబుల్ మీనింగ్‌గా అనిపించడంతో వెంటనే విజయ్ సేతుపతి జోక్యం చేసుకొని.."సరిగ్గా చెప్పు.. వేరే అర్థాలు వస్తాయి!" అని అన్నారు. దీనిపై వెంటనే నిత్యా క్లారిటీ ఇచ్చింది. "అయ్యో, నేను అలా అనలేదు! పెళ్లి విషయంలో వాళ్లు నన్ను మోటివేట్ చేస్తూ ఉండేవాళు అని చెప్పాలనుకున్నాను" అని వివరణ ఇచ్చింది. ఈ సంఘటనతో అక్కడున్నవారంతా తెగ నవ్వేశారు. ఇక ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది నిత్యా మీనన్ ఇప్పటివరకు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పలు హిట్ చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఆమె 6 భాషల్లో మాట్లాడగలదనే టాక్ కూడా ఉంది. విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ ఇద్దరికీ తెలుగు ప్రేక్షకుల్లో భారీ ఫాలోయింగ్ ఉంది. అందుకే 'సార్ మేడమ్' సినిమా తెలుగులో కూడా మంచి రెస్పాన్స్ పొందే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

## విజయ్ దేవరకొండతో మరోసారి రష్మిక?



టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. కింగ్‌డమ్ సినిమాతో విజయ్ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక విషయానికి వస్తే.. ప్రస్తుతం మైసా అనే చిత్రంలో నటిస్తుంది.